మీనా—ఆ ... నే నియ్యను ... అమ్మా భావ రాసిందే నే!...

శాంతమ్మ— నీకెట్లా తెలుసు ఎవరు వ్రాసింది నీ... ఒక వేళ మీనాన్నగారి ఉత్తరమేమో చింపబోకు సుమీ

మీనా—(అడ్రసుచూస్తూ)ఆశ్చర్యంగానాన్న పేరుందే!

శాంతమ్మ—అయితే బల్లమీద పెట్టేసెయ్యి

జయ—(ఉల్లాసంతో) నాన్నదా?

మీనా—(లేకదూడలాగ గంతులు వేసి) కాదేవ్. అమ్మా నాన్నగారి కేరాఫ్ జయలక్ష్మి అని ఉందే!! అక్కయ్యకే నే! ఇక్కడ! భావ రాసిందే నే! నే చెప్పలా?

జయ—(సంతోషంతో)ఇల్లా ఇయ్యి ఇల్లా ఇచ్చెయ్యకా (అని మీనచేతిలోనుంచి ఉత్తరం లాక్కోబోతుంది. మీనా అందకుండా పరుగెత్తుతుంది)

మీనా—ఇంద వే...నాకెందుకు నీ ఉత్తరం. (అని నిలబడుతుంది. జయ అందుకుంటానికి వెళ్ళగానే) అక్కా ఇంతా శే (అని దూరంగా నుంచుని ఎగురుతుంది సంతోషంతో)

శాంతమ్మ—మీనా, ఏమిటా ఎగురుడూ? దాని మొగుడు వ్రాసిన ఉత్తరం అంటే. దానికి ఆశ కదూ!

మీనా—ఆశేలే...... చింపనా...చింపుతా

శాంతమ్మ—అక్కయ్య కియ్యవే మీనమ్మతల్లీ

మీనా—చింపుతున్నా నేవ్ ......చింపు ......తు ...... న్నా ...... ను ...... (చింపబోతున్నట్లు నటిస్తుంది)

రత్తమ్మ—ఏదో పిచ్చిపిల్లలు. ఊఁ ఇంకేం రాశాడే... జయా... చదువు మరి.

జయ—"నేను హోటల్లో భోజనం చేస్తున్నాను"!

శాంతమ్మ—ఇంకా ఇబ్బంది ఏముందీ!... ఏమమ్మా. హాయిగా హోటల్లో భోజనం చేస్తాడు ! ఏమంటావు!

జయ—హోటలు భోజనం నాకేమీ సరిగా లేదు. (అని ఫక్కున నవ్వుతుంది)

శాంతమ్మ— ఎందుకే ఆనవ్వు...అంతా నవ్వుతున్నారే!! ఏముందమ్మా ఇందులో !!

మీన—(తల్లిబుగ్గమీద పొడిచి) నీకేం. అర్థంకాదు. శావడు త్తరంలో 'మొదట' - మా నాన్న అమ్మా లేదూ అని వ్రాయలే.

శాంతమ్మ—వ్రాస్తే?

మీన—వ్రాస్తే నేను ఒక్కక్షణ్ణే ఉండలేనూ...నీవు చప్పునరా అన్నమాట !

శాంతమ్మ—(ముక్కుపై వేలేసుకొని) అల్లాగటే!

మీన—అందుకని హోటలు భోజనం సరిగా లేదు

శాంతమ్మ—అందుకని భోజనం సరిగా లేక పోవటం ఏమిటే.

మీన—నీతలకాయ. నీకేం అర్థంగాదు. హోటల్లో అన్నం సయించటం లేదూ అంటే ఏమిటి?

శాంతమ్మ—ఏముందే

మీన—అక్కయ్య వెళ్ళి ... వండిపెడితే గాని ... ఆయనకు...అన్నం...సయించదట !! ఇప్పుడు తెలిసిందా?

మీనా—అదీ సంగతి!! పుస్తకంజూచి వంటచేయటం మూలానే...ఇంత బాగా తయారైంది!!

ఈ తెల్లకాయితాల పుస్తకం పెన్సులు ఇక్కడున్నవేం బావా? ఇందులో ఏవో లెఖ్ఖలు వ్రాసుకొన్నాడే! (చూచి విరగబడి నవ్వి.) అక్కా...అక్కా—రావాలె ఈలెక్క చూశావా... "పీసుకు బెండకాయలకు నాలుగు తులాల ఆవాలైతే...అర్ధశేరు నవటాకెక్క ఎంత? (మళ్ళీ విపరీతంగానవ్వి) లెక్కలుచేస్తున్నాడే వంటకూ!! (నవ్వుతెర) అమ్మ ఇక నవ్వలేనే కాసినిమంచినీళ్ళు ఇయ్యవే జయక్కా

జయ—బిందెలో ఉన్నట్లున్నాయి-(చెంబుతో ముంచి ఇస్తుంది)

మీనా—ఉప్పు నీళ్ళేమే !

జయ—అయ్యో......

బాబు—ఇల్లంటిపొరపాట్లు వస్తాయనేఇక్కడ వ్రాసి పెట్టాను ఇవి మంచినీళ్ళా, ఇవి ఉప్పు నీళ్ళా అని!

మీనా—నిజమేనే అక్కా, ఇక్కడ బిందెలకు కట్టిన అట్ట ముక్కలు చూడలేదు నీవూ!! పాపం. వాటిపైన, మంచినీళ్ళు ఉప్పు నీళ్ళు...అని వ్రాసి పెట్టాడే!! (నవ్వు)

జయ—ఇంటినిండా అట్ట ముక్కలే!!

మీనా—తీసి పారేయవే జయక్కా లేకపోతే... మన మెడలకు కూడా కట్టెట్టున్నాడు...జయ...మీనా... అని...

విజయ—పాడితేఏమవన్నా, పాడితే బావనన్ను...
ఎందుకనాలేం !

కాంతమ్మ—ఏమన్నాడో చెప్పవేం ?

పిల్లలు—చెప్పూ, చెప్పూమటి ...(నవ్వుతారు), చెప్పూ బుంగమూతి పెడతావేం ?

విజయ—ఊఁ, ఊఁ, బావటానన్ను పెండ్లిచేసుకొని, నన్నేతంతాడుట ! (ఏడుస్తుంది)

కాంతమ్మ—ఓస్ ఇదా ఇంతకూ సంగతీ, పెండ్లి అయిన తరువాత సంగతిగదా ? దానికి యిప్పటినుండీ ఏడ్వటంఎందుకులే. అయినా ఇప్పటికాలంలో పెళ్ళాలు మొగుళ్ళనేపట్టుకు తంతున్నారు.

విజయ—నేనే తంతా నిన్ను

రాముడు—పెండ్లిగానీ మరి

కాంతమ్మ—ఏమన్నాడే, మరీ ఇదౌతావు,, పగలు పోతావు, పగలమూరి వంకాయవు. తినుతోందరగా.

విజయ—బావా వాళ్ళంతా తినిపోయినారేలప్పుడే !

కాంతమ్మ—నీవుకూడా తినుమరి, వెళ్ళి వాళ్ళతో కలిసి ఆడుకోందువుగాని,

విజయ—బావదగ్గర మంచి బొమ్మలున్నాయెలమ్మా

కాంతమ్మ—టక్కరులంజ, బావఅంటేఇష్టమేమళ్ళీ!

వీధి గుమ్మంలోనుంచి

వెండి కొండలా ఈశ్వరుడండీ

భమిడి కొమ్ములా బసవయ్యండీ

విజయ—అమ్మో అమ్మ తంతుంది.

రాముడు—(విజయను కావలించుకొని) విజయా మనం తప్పకుండా పెండ్లి చేసుకొందాం బలేసరదాగా ఉంటుంది. ఎంత తమాషాగా ఉంటుందనుకొన్నావ్.

విజయ—మా అమ్మ చూస్తే తన్నదురా?

రాముడు—అవుననుకో. అత్తయ్య తంతుంది కాని. అత్తయ్య చూడకుండా చేసుకొందాం.

విజయ—(పెద్దగా నవ్వుతూ) ఎవ్వరూ చూడకుండా పెండ్లేమిటిరోయ్. మేళాలు తాళాలు ఏమీ లేకుండా నేనా పెళ్ళి?

రాముడు—అది కాదే. చూడూ ఒక తమాషా చేద్దాం మనం ఇద్దరం కలిసి సాయంత్రం వెళ్ళిపోదాము.

విజయ—ఎక్కడికీ?

రాముడు—ఎక్కడికేమిటి తాతయ్యగారి యింటికి.

విజయ—అమ్మో గుంటూరు తాతయ్యగారింటికా? అమ్మో అక్కడికి ఎల్లాగ వెళ్ళటం.

రాముడు—రైలు మీద గుంటూరు పోలేమూ? అయ్యో... నేను ఎన్నిసార్లు రైళ్ళో ప్రయాణం చేశానో నీకు తెలుసా లక్షసార్లు గుంటూరేమిటి మద్రాసుదాకా పోగలను!

విజయ—అబ్బ! మద్రాసే! అత్తయ్య బాబో! నువ్వొక్కడివే!

రాముడు—ఆ నేనొక్కడ్నే! మద్రాసేమిటి! ఇంకా ఎంత దూరం పొమ్మన్నా నాకేం భయం లేదు.

